36

# కుమారత్వపు దీవెన

## (8:14-17)

1 యోహాను 3:1లో యోహాను యిలా రాశాడు, "మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే."[1] ఈ లేఖన భాగము విస్మయత, ఆశ్చర్యాన్ని సయితం కలిగిస్తుంది. ఈ విశ్వానికి సృష్టికర్త – సమస్తానికి ప్రభువు – మన తండ్రి, మరియు మనము ఆయన పిల్లలం. "ఎంత గొప్ప" అనేది *potapen* నుండి తర్జుమా చేయబడింది. అసలైన అర్థం "ఏ దేశానికి" అని.[2] J. W. Roberts, "ఆయన పిల్లలుగా అవడానికి అనుమతించిన దేవుని ప్రేమ, ఎంత ఘనమైనది అద్భుతమయ్యిందంటే, లోకంలో దేనితో పోల్చడాన్నైనా ధిక్కరిస్తుంది" అని అన్నాడు.[3] ఈ "లోకానికి వెలుపటి రకమైన ప్రేమ" దేవుని ప్రేమయని ఒక రచయిత సూచించాడు.[4]

ఆయన పిల్లలని మనలను పిలువడంలో దేవుని ప్రేమయొక్క మహత్త్యం ఈ మూల వాక్యమందు కన్పిస్తుంది: దేవుని కుమారులు కుమార్తెలు అయ్యుండడంలోని దీవెన అనేది రోమా 8:14–17లోని చర్చనీయాంశమైయున్నది. John R. W. Stott యిలా రాశాడు,

> ఈ పేరాగ్రాఫ్‌ను గూర్చి వెంటనే గుర్తింపదగినదేమంటే దాని నాలుగు వచనాల్లోని ప్రతి ఒక్కటి దేవుని ప్రజలు ఆయన పిల్లలని లేక కుమారులని పిలువబడడం (అందులో "కుమార్తెలు" కూడా ఉన్నారనుకో), మరియు ప్రతి ఒక్కదానిలో ఈ ఆధిక్యతగల స్థితి పరిశుద్ధాత్మ యొక్క స్థితికి సంబంధం కలిగినదైయుంది.[5]

కుమారత్వపు దీవెనలను మనం పఠిస్తుండగా, "నేను దేవునికి నమ్మకమైన బిడ్డనా?" అని నిన్ను నీవే అడుగుకో.

### దేవుని కుమారులు (8:14)

**వాగ్దానం తెలుపబడింది**

మన మూలవాక్యము యిలా ఆరంభమౌతుంది, "దేవుని **ఆత్మ**చేత ఎందరు నడిపింపబడుదురో[6] వారందరు దేవుని కుమారులైయుందురు" (14 వచనం). "For" (*gar*) 14వ వచనాన్ని ముందు వచనాలతో ముడివేస్తుంది. "ఆత్మానుసారముగా" జీవించడాన్ని గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు (4 వచనం), "ఆత్మ విషయముల మీద"

మనస్సునుంచువారు (5 వచనం), "ఆత్మచేత శరీరకార్యములను చంపివేయువారు" (13 వచనం). ఆ విధంగా జీవించేవారు దేవుని కుమారులైయుంటారు.

### సమస్య ఆలోచింపబడింది

ఆత్మయొక్క నడిపింపుపై బహుగా నొక్కి చెప్పుతూ, వచనం 14 తరుచుగా దాని సందర్భంనుండి ఎత్తివేయబడుతుంది. పౌలు నొక్కి చెప్పేది అది కాదు. ఆత్మచే నడిపింపబడడానికి మనలను మనమే అనుమతించుకోవలసిన అవసరతపై పౌలు తన దృష్టిని కేంద్రీకరించాడు. "ఎవరు దేవుని ఆత్మచే నడిపించబడడానికి యిష్టపడతారో వారు నిజమైన దేవుని పిల్లలైయుందురు" అని NCV అంటుంది. 14 వచనం ఎక్కువగా వెంబడించ డానికి సంబంధించిందే గాని ఆత్మయొక్క నాయకత్వానికి సంబంధించిందికాదు; " 'ఆత్మచే నడిపింపబడడమంటే, ఆత్మచే తీర్మానించబడిన నీ జీవితపు ప్రాథమిక (orientation) పునశ్చరణ విధాన దిశ కలిగియుండడమని అర్థం' "[7] అని Douglas J. Moo వ్రాశాడు.

ఏదికాకపోయినా, "ఆత్మచే మనం ఎలా నడిపింపబడతాం?" అని విద్యార్థులు తరుచుగా పట్టపడతారు. దైవికమైన నాయకత్వమనేది పౌలుచే పరిచయం చేయబడిన నూతన భావన కాదు. కీర్తన 23లో ఎరుకైన మాటలను ఆలోచించు: "తన నామమును బట్టి నీతి మార్గములలో నన్ను నడిపించుచున్నాడు" (3 వచనం; KJV). మనం ఈలాటి పాటలను పాడుతాం:

> ఆయన నన్ను నడిపిస్తున్నాడు: ఓ దీవెనకరమైన ఆలోచన!
> పరలోకపు ఆదరణ మాటలతో నింపబడిన!
> నేనేమిచేసినా, నేనెక్కడ ఉన్నా,
> ఇంతకు దేవుని హస్తము నన్ను నడిపించును.[8]

ఏదియెలాగున్నా, ఏదోయొక హేతువుకొరకు, పరిశుద్ధాత్మచేత నడిపింపబడడం అనేదానికి వేరైన ప్రాధాన్యతను తగిలిస్తారు. మర్మమైయున్న గుసగుసలు, బయలుపరచే కలలు, మనస్సు భ్రమించే దర్శనాలు, ప్రతిఘటించలేని ప్రేరేపనలు (తాకుడులు), ముంచివేసే ఫీలింగులు గురించి వారు మాట్లాడతారు, ఆత్మ నడిపింపునుగూర్చి తెలిసి కొనడానికి మనం మన ఫీలింగ్స్ మీద ఆధారపడినట్టయితే, మనమందరం శిథిలమై పోతాం, ఎందుకంటె అంతకంటె నిలకడలేని స్థితి మరొకటి ఉండదు లేదా ఫీలింగ్స్‌కంటె ఆధారపడదగనిది మరేది ఉండదు. సైన్యంలో ఉన్న తన కుమారుడు యుద్ధంలో చనిపోయాడనే సమాచారం పొందిన ఒక స్త్రీని గూర్చి J. D. Thomas చెప్పాడు.[9] ఆమె కల్లోలమైపోయింది. మొదటి సందేశం తప్పు, తన కుమారుడు యింకా బ్రతికే ఉన్నాడన్న సమాచారం ఆమె మరల పొందింది. ఆమె ఆనందానికి అవధులు లేవు. చివరిగా, రెండవ సందేశము దోషంగా పంపబడినట్టున్నా, మొదటి సందేశమే నిజమన్నట్టును ఆమెకు చెప్పారు – ఆమె నిరాశా సాగరంలో దూకింది. మనం చెప్పేది, చేసేది ఫీలింగ్స్ మాత్రమే అయితే, మనం ఇసుకమీద భవనాన్ని నిర్మించినవారముగా

ఉంటాం.

తన ఫీలింగ్స్ ఆత్మచే ప్రేరేపింపబడి, ఆత్మచే నడిపింపబడినవని తన సొంత మానసిక విధానాల ఫలితమో లేక దుష్టునినుండియే కలుగుతున్నవో మనం తెలిసికొనేది ఎలా? కొన్నిసార్లు ఈ జవాబు యివ్వబడుతుంది: "బైబిలుకు వ్యతిరేకంగా ఏమి చేయడానికైనా పరిశుద్ధాత్మ ఎన్నడు ఎవనినే నడిపించదు" అని ఈ రీజనింగ్ సమస్యలోని ఒక భాగంతో మాత్రమే డీల్ చేస్తుంది. "నడిపించడం" అనేది దేవుని వాక్యానికి వ్యతిరేకమైతే, తప్పకుండా అది ఆత్మచేత "నడిపించబడడం" కాదు – కాని విశ్వాస పరిధిలో కాకుండ, ఆ "నడిపించడం" అభిప్రాయపు పరిధిలోనైతే ఏమి? తాను ఆత్మచేత "నడిపింపబడుతున్నట్టు" ఒక వ్యక్తి చెప్పుకున్నంత మాత్రాన ఆ వ్యక్తి "ఆత్మచేత నడిపింపబడినట్టు" ఆ గ్రూపులో ఉన్నవారు ఆటోమాటెక్‌గా నమ్మారు అని తెలిసికొనడానికి చారిస్‌మాటిక్ సాహిత్యం సరిపోయినంత చదివాను. తాను "ఆత్మచేత నడిపింపబడుతున్నట్టు" ఒకే వ్యక్తి "చెప్పుకుంటున్న" ఒక సభ్యురాలను గూర్చి ఒక చారిస్‌మాటిక్ ప్రీచర్ రాశాడు. తాను ఒక పుస్తకం కొనవలసియుందని "ఆత్మచే నడిపింపబడిన" ఆమె తనకు చెప్పిందట. ఆ పుస్తకం అప్పటికే తన గ్రంథాలయంలో ఉన్నందున, ఆ వర్తమానం తనకు యివ్వడానికి ఆ స్త్రీ "ఆత్మచేత నడిపించబడిందంటే" అతడు సందేహించినట్టు చెప్పాడు.

ఫీలింగ్స్ ఆధారపడదగిన మార్గదర్శి కాదని నేను మరల అంటున్నా. ఆత్మచేత నడిపింపబడడానికి మనం మన ఫీలింగ్స్ మీద ఆధారపడడమైతే, ఆయన మనలను ఏమి చేయగోరుతున్నాడో మనం ఎన్నడూ తెలిసికోలేం.

మనం ఎలా నిశ్చయంగా ఉండగలం? వాక్యంనొద్దకు వెళ్లడంవలన, ఆయన ప్రేరేపించిన, వ్రాయించిన వాక్యంవలన. మనం ఎలా జీవించాలని పరిశుద్ధాత్మ కోరుతున్నాడో తెలిసికొనడానికి ఖచ్చితమైన మార్గాన్ని నేను యింతకంటె ఎక్కువగా నొక్కి చెప్పలేను. బైబిలును చదవడం పరిశీలించడమే. బైబిలును చదివి దాని న్యాయ విధులను నా ఆలోచనలుగా ఎంతగా చేసికొంటానో దేవుని హృదయానికి నేను అంత సమీపంగా చేరుకుంటాను. వాక్యం బోధించేది చేయడానికి నేను ఎంతగా ప్రయాస పడతానో దేవుని ఆత్మచే నడిపింపబడుతున్నానని అంత నమ్మికగా ఉంటాను.

తక్కువ తేటైన విధానాలలో ఆత్మ నడిపింపగలదా? పౌలు తరచుగా "తెరువబడిన ద్వారాలను" గూర్చి, ప్రభువునందు నీకు మంచి "సహాయము" ప్రాప్తించెను అంటూ మాట్లాడతాడు (1 కొరింథీయులకు 16:9; 2 కొరింథీయులకు 2:12; కొలొస్సయులకు 4:3లను చూడు). నా జీవితంలో, "తెరువబడిన ద్వారాలు" – దేవుడు నాకు అనుగ్ర హించిన సహాయము తలాంతులతో ఏమి చేయాలని కోరుతున్నాడో ఆ అవకాశాలను నేను ఎరిగాను. పైగా, ఆత్మ మన జీవితాలను ప్రభావితం చేసే మార్గాలను గూర్చి మనం ఆలోచిస్తుండగా, దైవ భక్తి కలిగి దేవుని చిత్తాన్ని గొప్పగాను, లోతుగాను గ్రహించిన స్నేహితుల సలహాలను సహితం మనం అందులో చేర్చవలసి యుండవచ్చు (సామెతలు 1:5; 12:15; 13:10లను చూడు).

సాధ్యమైన యితర దైవికమైన ప్రభావాలు పేర్కొనవచ్చు, గాని వాక్యం కాకుండ

ఏ "నడిపింపైనా" తక్కువైనదే. మన జీవిత అనుభవాలు వ్యాఖ్యానానికి లోనైనవై మన సొంత కోర్కెలు ఆలోచనలచే రంగుకొట్టబడినవైయుంటాయి. రెండు మార్గాలో నేను బలంగా హెచ్చరిస్తున్నాను. మొదటిది, దేవుని వాక్యపు వెలుగులో "సమస్తము జాగ్రత్తగా పరిశీలించు" (1 థెస్సలొనీకయులకు 5:21). రెండవది, నీవు చేసే దేనిలోనైనా దేవుని సహాయము, నడిపింపు ఉన్నట్టు చెప్పుకొనడానికి వెనుకంజ వేయవు. దేవుడు "యిది చేయమని చెప్పాడు," లేక ఆయన "దీన్ని నా హృదయంమీద పెట్టాడు" అని నిశ్చయంగా చెప్పే అతిశయపు సాహసం పట్ల జాగ్రత్త. దేవుడు నీ జీవితంలో పని చేయడంలేదని[10] నేను అనడంలేదు; ఆయన ఏమి చేశాడో మందకోడిగానైనా చూడ డానికి సహాయం మాత్రమే నీకు కొంత గోచరమయ్యేలా చేస్తుంది. నేటినుండి 20, 30 సంవత్సరాల తరువాత నీవు వెనుకకు తిరిగి చూచి, నీకు సంభవించిన ప్రత్యేకమైన సంఘటనలలో దేవుని హస్తాన్ని నీవు చూడగలవు. ప్రస్తుతానికి, వాక్యమందు ఆత్మయొక్క నడిపింపు వెంటాడడానికి నీకు చేతనైనంతమట్టుకు చేయి. నీవు దాన్ని చేసినట్టయితే, "మేలుకలుగుటకై సమస్తమును సమకూర్చి దేవుడు జరిగిస్తున్నట్టు నీకు నమ్మిక కలుగుతుంది" (రోమా 8:28).

**వాగ్దానం నొక్కి చెప్పబడింది**

ఏదియెలాగున్నా, రోమా 8:14లో పౌలుయొక్క ప్రాథమిక దృష్టి మనం ఆత్మను వెంబడించడమై యుందని మరోసారి అంటున్నా, అది ఆత్మ నడిపింపు కాదు ఆత్మనను సరించినవారమైతిమా మనం నిజంగా "దేవుని కుమారులమై" యున్నామని పౌలు అభయమిచ్చాడు. ప్రఖ్యాతిగాంచిన కుమారుడవైయుండ ఒకనికి ఉత్సాహంగ ఉండవచ్చు. ఒక ధనికుని కుమారులైయుండ అనేకులు సంతోషిస్తారు. దానంతటికంటె దేవుని కుమారుడైయుండడం ఎంతో ఘనమైనది!

"కుమారులు" అనేదానికి (*huios* కు బహువచనం) 14వ వచనంలో సాధారణమైన విధానంగా స్త్రీ పురుషులనిరువురుని సూచించింది. 16 వచనంలో "దేవుని కుమారులు" అనడానికి బదులు "దేవుని పిల్లలు [*teknon* కి బహువచనం]" అనే ప్రయోగం వాడబడింది. "దేవుని కుమారులు" అనే ప్రయోగంలో తండ్రికి[11] కుమారులు, కుమార్తెలు యిరువురు చేర్చబడ్డారు.

దేవుని కుమారులు అని పిలువబడునట్లు "తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనో చూడండి" (1 యోహాను 3:1)! ప్రఖ్యాతిగాంచిన ఒక స్త్రీ యొక్క చిన్న కుమార్తెను మీ తల్లికి ప్రియమైన బిడ్డ ఎవరు? అనే ప్రశ్నను అడిగారు. అందుకు ఆ బాలిక యిలా జవాబిచ్చింది, "దానియేలును మా అమ్మ మిక్కిలిగా ప్రేమిస్తుంది. ఎందుకంటే అతడు యింటికి పెద్దవాడు. ఆమె జాన్‌న్ని మిక్కిలిగా ప్రేమిస్తుంది ఎందుకంటె అతడు కనిష్టుడు. ఆమె నన్ను మిక్కిలిగా ప్రేమిస్తుంది ఎందుకంటె నేనొక్కతెనే యింటికి ఆడపడుచుని."[12] నీవు దేవుని కుమారుడవా, కుమార్తెవా? అట్లయితే దేవుడు "నిన్ను మిక్కిలిగా ప్రేమిస్తున్నాడని" నీవు ఎరుగగలవు!

## దత్త పుత్రులు (8:15, 16)

**భాగ్యము**

దేవుని బిడ్డయైయుండడం ఎంత ప్రత్యేకతయో వచనం 15లో పౌలు నొక్కి చెప్పుతున్నాడు: "ఏలయనగా మరల భయపడుటకు[13] మీరు దాస్యపు ఆత్మను పొందలేదు గాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము, 'అబ్బా! తండ్రి! అని మొఱ్ఱపెట్టుచున్నాము [*pater*]!' "

వచనం 15కు సంబంధించి "**ఆత్మ**/ఆత్మ" అనే ప్రశ్న ఉంది. ఈ వచనంలోని రెండవ ప్రయోగంలో "ఆత్మ" అని **"ఆ"** పెద్ద అక్షరం వాడబడింది (KJV; NIV చూడు), కొన్నింటిలో రెండు సందర్భాల్లోను పెద్ద **"ఆ"** వాడబడింది (REB చూడు). రెండు సార్లు పెద్ద **"ఆ"** ఉపయోగించినట్టయితే, దాని అర్థమేమంటే, "నీవు పొందిన ఆత్మ నిన్ను బానిసలుగా చేయలేదు గాని కుమారులుగా చేశాడు." రెండుసార్లు (NASBలో ఉన్నట్టు) చిన్న "ఆ" మాత్రమే ఉపయోగించినట్టయితే, "ఆత్మ" అనేది రెండవ భావంతోనే ఉపయోగింపబడి (*pneuma*), "సహకారము చేయు స్వభావంవలె," "పొదునును, రీతిని, లేక స్థితిని" సూచిస్తుంది.[14] (ఈ ప్రయోగానికి బైబిలు ఉదాహరణ, 2 తిమోతి 1:7 చూడు.) పెద్ద **"ఆ"** ఉపయోగించినా, చిన్న "ఆ" ఉపయోగించినా సందేశం మాత్రం అదే: మనం రక్షింపబడినప్పుడు, దేవుడు మనలను బానిసలుగా చేయలేదు, కాని కుమారులుగా చేసికొన్నాడు![15] గలతీయులకు 4:7 పౌలు ఈ విధంగా వ్యక్తపరచాడు: "కాబట్టి నీవిక దాసుడవు [బానిసవు] కావు కుమారుడవే; కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు."

బానిసత్వానికిని, కుమారత్వానికిని మధ్యగల వ్యత్యాసం మనకంటె బాగా పౌలుయొక్క అసలు పాఠకులకు తెలుసు. బానిసత్వానికిని, ధైర్యానికిని, దయకొరకు ఒకని దగ్గర నీచంగా ప్రవర్తించడానికిని, నమ్మకానికిని, దేవుని శిక్షించువానిగా చూడడానికిని, ఆయనను తండ్రిగా వీక్షించడానికిని తేడావుంది.[16] బానిసకు, యజమానునికి గల సంబంధాన్ని ఎవరైనా నిశ్చయించితే అది భయం; కాని మరల భయపడుటకు మనము "దాస్యపు ఆత్మను పొందలేదు" గాని "కుమారులుగా స్వీకరింపబడిన దత్తపుత్రాత్మను పొందాం"! మన యజమానుని సమీపించినప్పుడు వణకిపోడానికి మనం బానిసలం కాము; మన తండ్రి ప్రసన్నతతో ఆదరణను పొందే కుమారులమైయున్నాం!

ఈ విధంగా మనం దీవించబడిన కారణాన, " 'అబ్బా! తండ్రీ!' అని మొఱ్ఱపెట్టు చున్నాము" (8:15బి). "అబ్బా" అనేది అరామీ పదం, "తండ్రి" అని దాని అర్థం, అయితే అది దానికంటె మిన్నయైనది. "తండ్రి" అనే దానికి అది చిన్న బిడ్డ యొక్క పదం – యిది "papa"? లేక "daddy" వంటిది.[17] దేవుని సంబోధించడంలో యూదులు ఈ సన్నిహితమైన పదాన్ని ఎక్కువమంది ఉపయోగించలేదు, కాని గెత్సేమనే తోటలో ప్రభువైన యేసు యిలా సంబోధించారు, "నాయనా! తండ్రీ! నీకు సమస్తము సాధ్యము; ఈ గిన్నె నాయొద్దనుండి తొలగించుము; అయినను నా యిష్టప్రకారము

కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్ము” (మార్కు 14:36).

ప్రాచీన యెరూషలేములో జనసాంద్రతగల మార్కెటు స్థలాలలోగుండా నడుస్తూ, పిల్లలు తమ చేతులను పైకెత్తి “అబ్బా! అబ్బా!”[18] అని తమ తండ్రులను పిలుస్తున్న దృశ్యాన్ని తిలికించినట్టు Chris Bullard చెప్పాడు. ఆలాటి కేకలో ఎంతో చేర్చబడవచ్చు: “నాయనా! నేను అలసిపోయాను నన్ను పట్టుకో!”; “ఈ అల్లరి మూకకు నేను భయ పడుతున్నాను; నాయనా నన్ను పట్టుకో!”; “నాకు సహాయము చేయండి, నాయనా, నాకు సహాయము చేయి!” “అబ్బా” అనే ఈ పదం దేవునితోగల తండ్రి/బిడ్డల బాంధవ్యాన్ని వ్యక్తపరచే బహు రమ్యమైన పదమైయుంది.

**విధానం**

మనం ఏ విధంగా దేవుని పిల్లలమౌతాం? “మనము దత్త[19] పుత్రాత్మను పొందితిమని” పౌలు తెలిపాడు (రోమా 8:15బి; నొక్కి చెప్పింది నాది). ఆత్మసంబంధమైన జన్మద్వారా మనము దేవుని పిల్లలమైనట్టు బైబిలులో మరో చోట చెప్పబడింది (యోహాను 3:3, 5; 1 పేతురు 1:22, 23; 1 యోహాను 2:29; 3:9; 4:7; 5:1, 4, 18), అయితే కొన్నిసార్లు పౌలు పెంచుకున్న పోలికను ఉపయోగించాడు (గలతీయులకు 4:5; ఎఫెసీయులకు 1:5 చూడు). అదే సంగతిని ఈ రెండు పోలికలు కొంచెం వ్యత్యాసమైన విధానాల్లో చూడదమైయుంది: ఆ విధానాలలో వేరైన విషయాన్ని ప్రతిదీ నొక్కి చెప్పుతుంది.

“స్వీకరించడం” అనేది *huiothesia* అనే మిశ్రమ పదమైయుంది, *huios* (“కుమారుడు”) *thesis* (“చోటనుంచు”). తన తలిదండ్రులకు జన్మనుబట్టి చెందక పోయినా, (బిడ్డ) కుమారుని స్థానము, స్థితి, ఆధిక్యత యివ్వబడిన వ్యక్తిని అది సూచిస్తుంది.[20] మనకు తెలిసినంతమట్టుకు యూదుల మధ్య దత్తస్వీకారము ఆచరించబడినట్టులేదు, కాని తక్కిన సమాజాల్లో అది సాధారణమైయుంది. F. F. Bruce యిలా రాశాడు: “క్రీ.శ. మొదటి శతాబ్దంలోని రోమా ప్రపంచంలో, తన పేరును సార్ధకం చేసి, తన ఆస్తికి కర్తయగునట్లు పెంచుకున్న కుమారుడు పెంపుడు తండ్రిచేత ఆలోచనాపూర్వకంగా కోరుకొనబడినవాడు.”[21] దేవునికి ఒకే ఒక “సహజమైన” కుమారుడున్నాడు, మిగిలిన మనమందరం స్వీకరించబడిన కుమారులమైయున్నామని చెప్పబడింది.[22]

దత్తత తీసికొనడంలో కొంత ప్రత్యేకత ఉంది. తమ సొంతముగా ప్రేమించి, పెంచుకొనడానికి తల్లిదండ్రులు ఆ బిడ్డను కోరుకుంటారు. Elijah Ray Lovejoy అనే కొరియా బాలుని నా కుమార్తె Angi తన భర్త Dan దత్తత తీసికొన్నందున ఈ విధానాన్ని నేను ఎక్కువగా అభినందించవచ్చును. తన బిడ్డను పెంచుకున్న సంగతిని తెలిపే *Elijah's Story* అని పిలువబడే ఒక బొమ్మల పుస్తకం Angi వద్ద ఉంది.[23] ఆ పుస్తకంలోని కొన్ని విషయాలు ఈ క్రింద ఉన్నాయి:

> నిన్ను తెచ్చుకోవలసిన సమయం వచ్చినప్పుడు, మేము పెద్ద విమానం ఎక్కాం. ఓక్లహోమానుండి కొరియాకు చాలా దూరం! ఆ విమానంలో మేము చాలా చాలా సేపు ఉన్నాం. విమానంలో చాలమంది ప్రజలు నిద్రపోతున్నారు; కాని మేము ఉల్లాసంగా ఉండి, నిద్రపోలేదు!

> మేము కొరియాకు వచ్చిన తరువాత, మేము నిన్ను తొలిసారిగా కలిసికొన్నాం. మేము నిన్ను మొదటి సారిగా చూచినప్పుడు, ... నీవు అటు యిటు కదులుతూ సంతోషంగా ఉన్నావ్. నీవు మాకు పెద్ద అద్భుతమైన ఎలైజా చిరునవ్వు యిచ్చావు, మేము నిన్ను ఎంతో ప్రేమించాం! ...
>
> నీకు తలిదండ్రులమైయుండడానికి మేమెంతగానో దీవించబడ్డామని మాకు తెలుసు. మేము నిన్ను Elijah అని పిలిచాం, "యెహోవా దేవుడైయున్నాడని" దాని అర్థం. నీవు దేవుని ముద్దు బిడ్డగా జన్మించావు ఆయన నీ జీవితాన్ని దీవించునని ప్రార్థించుతాం.

Angi, Danelu Elijahను కోరుకున్నారు – మనలను తన కుటుంబంలోనికి పెంచుకొనటానికిని దేవుడు కోరుకున్నాడు![24] "అసలైన దేవుని కుటుంబపు పరిధిలోనికి దేవుడు మనలను స్వీకరించాడు" అని Phillips' ఉపయోగించింది. ఆ వాస్తవాన్ని రుచించడానికి ఒక క్షణం తీసికో.

మనం ఎలా జీవించాలి, మసలుకోవాలి అనేదానిమీద మన దత్తస్వీకారం తన ప్రభావాన్ని కనుపరచాలి. "ఆ కుటుంబంలోనికి పెంచుకున్నవారుగా దేవుని సొంత బిడ్డలవలె మీరు ప్రవర్తించాలి" అని NLT అంది (నొక్కి చెప్పింది నాది).

**ఋజువు**

ఆలోచించడానికి ఉల్లాసంగానే ఉంది, కాని నిజంగా మనం దేవుని పిల్లలమని మనకెలా తెలుసు? రోమా పత్రికలో తరచుగా ఉపయోగించిన కోర్టురూమ్ భాషకు మళ్లించి రుజువు యివ్వడానికి పౌలు తిరిగాడు: "మనము దేవుని పిల్లలమని **ఆత్మ** తానే[25] మన ఆత్మతోకూడ సాక్ష్యమిచ్చుచున్నాడు" (రోమా 8:16). తర్జుమా "మన ఆత్మతో" అని ఉండాలా లేక "మన ఆత్మకు" అని ఉండాలా అనే విషయంలో పండితుల మధ్య చర్చ జరిగింది, కాని మూల వాక్యాన్ని మిక్కిలి సహజంగా చదవడానికి "మన ఆత్మతో" అని ఉండాలి: "తో సాక్ష్యమిచ్చు" అనేది *summartureo*నుండి వచ్చింది. ఇది *martureo* సాక్ష్యమిచ్చు అని *sun* అంటే "తో" అని అర్థం.

"ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట" ప్రతి మాటయు స్థిరపరచబడునని బైబిలు బోధిస్తుంది (మత్తయి 18:16; ద్వితీయోపదేశకాండము 17:6; 19:15; యోహాను 8:17 చూడు). నీవు నిజంగా దేవుని బిడ్డవనడానికి యిద్దరు సాక్షులున్నట్టు పౌలు అంటున్నాడు: పరిశుద్ధాత్మ మరియు నీ ఆత్మ. "ఆత్మ తానే మనము దేవుని పిల్లలమని చెప్పడానికి మన ఆత్మలతో జతకలిపాడు" అని NCV అంది. "మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మరియు మన ఆత్మ ఐక్య సాక్ష్యమునిస్తున్నాయి" అన్నట్టు JB అంది.

ఆత్మ సాక్ష్యమును గూర్చి కొందరు రచయితలు వాఖ్యానించినప్పుడు "పరిశుద్ధాత్మ మన హృదయానికి నిశ్చయత ఫీలింగ్ తెస్తున్నట్టు మాట్లాడారు." ఆలాటి వ్యాఖ్యానంలో కనీసం నాలుగు దోషాలున్నాయి. మొదటిది, అది మన ఆత్మలకు వచ్చే సాక్ష్యం గాని మన ఆత్మతో యిచ్చే సాక్ష్యం కాదు. రెండవది, (ముందుగా గుర్తించినట్టే) ఫీలింగ్స్ మారుతూ ఉంటాయి, స్వభావాన్ని బట్టి నమ్మదగినవి కావు. ఆత్మయొక్క సాక్ష్యం

ఆధారపడేదానికంటె తక్కువైయుంటుంది. మూడవది, "ఫీలింగ్-సాక్ష్యం" నమ్మేవారు నమ్మకమైన ప్రతి దేవుని బిడ్డ ఈ "ఫీలింగు" కలిగియుండాలని చెప్తుతారు. ఆత్మ సాక్ష్యము ప్రతి బిడ్డకు. గనుక, ఆ సాక్ష్యము ఏమైనప్పటికి, అది కేవలం అంతర్గత ఫీలింగ్ అయ్యుండకూడదు. నాల్గవది, అలాటి వ్యాఖ్యానం పౌలు మనస్సులో ఉన్నట్టు మూలవాక్యం గాని, సందర్భంగాని సూచించదు. ఆత్మ సాక్ష్యానికి యిది వ్యాఖ్యాన కర్తల సిద్ధాంతపరమైన పక్షపాతమేగాని మాటల వాక్యం యొక్క జాగ్రత్తయైన భాష్యం కాదు.

దానికి ముందున్న వచనాలనుండి వచనం 16ను ఒంటరిగా చేయకూడదు. "ఆత్మ" (పరిశుద్ధాత్మ) కలిగినవారమై మనము – " 'అబ్బా! తండ్రీ!' అని మొఱ్ఱపెట్టుచున్నాము" అని పౌలు యిప్పుడే చెప్పాడు (15బి వచనం). వచనాలు 15, 16ల మధ్యగల దగ్గర బంధాన్ని NEB నొక్కి చెప్పింది. "ఆత్మ ... మనలను కుమారులనుగా చేస్తూ, 'నాయనా! తండ్రీ!' అని మొఱ్ఱపెట్ట సామర్థ్యం కలిగిస్తుంది. ఆ మొఱ్ఱలో మనము దేవుని పిల్లలమని సాక్ష్యమిచ్చుటయందు దేవుని **ఆత్మ** మన **ఆత్మ**తో జతకూడతాడు" (15, 16 వచనాలు; నొక్కి చెప్పింది నాది; RSV చూడు). రోమా 8:15, 16లకు క్రాస్ రిఫెరెన్సు గలతీయులకు 4:6: "మరియు మీరు కుమారులైనందున, 'నాయనా, తండ్రీ,' అని మొఱ్ఱపెట్టు తన కుమారుని **ఆత్మ**ను దేవుడు మన హృదయములలోనికి పంపెను." "నాయన! తండ్రి!" అని మొఱ్ఱపెట్టేది గలతీయులకు 4:6లో పరిశుద్ధాత్మయైయుండగా, రోమా 8:15లో "నాయనా! తండ్రీ!" అని మొఱ్ఱపెట్టేది మన ఆత్మలని గుర్తించు. ఇది రెండువైపుల సాక్ష్యం. "దేవుడు మన నాయన, తండ్రి" అని మన ఆత్మలు సాక్ష్యమిస్తున్నాయి. పరిశుద్ధాత్మ సమ తాళము వేస్తున్నట్టు, "అవును, అది నిజమే! దేవుడు నిజంగా వారి తండ్రి!" అని అంటాడు.

ఈ సత్యానికి పరిశుద్ధాత్మ ఎప్పుడు సాక్ష్యమిస్తాడు? ఆయన వాక్యాన్ని ప్రేరేపించి నప్పుడు. కొరింథీయులకు వ్రాయడంలో, "ఆత్మ నేర్పు మాటలతోనే" తాను బోధించినట్టు పట్టు వీడక పౌలు తెలిపాడు (1 కొరింథీయులకు 2:13). విధేయతతో కూడిన విశ్వాసముతో దేవుని కృపను మనం సద్వినియోగం చేసికొన్నప్పుడు, దేవుని కుటుంబంలో మనం భాగమైయుంటామని క్రొత్త నిబంధనయందు ఆత్మ సాక్ష్యమిచ్చాడు. ఆత్మ సాక్ష్యాన్ని శ్రద్ధగా ఆలకించు: "యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీయులకు 3:26, 27; నొక్కి చెప్పింది నాది).

"లేఖనాలు ఆత్మయొక్క 'సాక్ష్యమని' పిలువబడడంలో నీకు నమ్మకముందా?" అని ఎవరైనా అడుగవచ్చు. హెబ్రీయులకు 10 చూడు, "అక్కడ పరిశుద్ధాత్మ యిలా సాక్ష్యమిస్తున్నాడు" (15 వచనం; నొక్కి చెప్పింది నాది). ఆత్మ దానిని ఎలా చేస్తాడు? రచయిత యిలా కొనసాగించాడు:

> ఈ విషయమై పరిశుద్ధాత్మ కూడ మనకు సాక్ష్యమిచ్చుచున్నాడు. ఏలాగనగా – ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధనే ఇదే – నా ధర్మవిధులను వారి హృదయమునందుంచి వారి మనస్సు మీద వాటిని వ్రాయుదును

అని చెప్పిన తరువాత

– వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను

అని **ప్రభువు** చెప్పుచున్నాడు (హెబ్రీయులకు 15–17 వచనాలు; నొక్కి చెప్పింది నాది).

ఈ కొటేషన్ పరిశుద్ధాత్మచే ప్రేరేపింపబడింది – యిర్మీయా 31:33, 34నుండి తీయబడింది (2 పేతురు 1:21 చూడు). Jim McGuiggan యిలా రాశాడు,

> లేఖనములమీద తమ నమ్మికను ఆధారంచేసికొనడం ప్రజలకు అతి ముఖ్యమైయుంది, అనుభవాలకు అది అర్థమిస్తుంది. రక్షణకు అనుభవాలను స్తంభముగా ఆధారంగా చేసికొన్నప్పుడు గుర్రానికి ముందు బండిని పెట్టినట్లౌతుంది.
>
> … బైబిలునందు ఆత్మ సాక్ష్యం పలికాడు, అందులో ఎదుగుదాం. మన అనుభవాలు బైబిలుచే వ్యాఖ్యానించుదాం. మన అనుభవాలచే బైబిలును వ్యాఖ్యానించరాదు.[26]

అనుభవ జ్ఞానులైన సువార్తికులు రోమా 8:16ను ఉపదేశించినప్పుడు, వారు తరచుగా కోర్టురూమ్ దృశ్యాన్ని చిత్రిస్తారు. వారి ఉదాహరణలో, వారు మొదట పరిశుద్ధాత్మను సాక్షిగా పిలిచి, ఆత్మ యిలా చెప్పుతున్నట్టు వారు ఊహిస్తారు, “నీవు యేసునందు విశ్వాసముంచి ఆయన యిష్టాన్ని జరిగించినట్టయితే, నీవు దేవుని బిడ్డవు.” దాన్ని స్థాపించడానికి వారు కొత్త నిబంధననుండి లేఖన భాగాలను కోట్ చేస్తారు. తరువాత, వారి ఉదాహరణలో, మత ఊహలోని క్రైస్తవుడు నిలిచి సాక్ష్యమియ్యడానికి వారు పిలుస్తారు: “పరిశుద్ధాత్మ ఏమి తెలియజేశాడో దాన్ని నేను జరిగించాను, గనుక నేను దేవుని బిడ్డను” అని సాక్ష్యం పలికాడు. ఈ విధానాన్ని కొందరు సూక్ష్మమైనదిగా ఎంచుతారు, కాని పరిశుద్ధాత్మ మానవ ఆత్మతో ఎలా సాక్ష్యమిస్తాడో దాన్ని అది ఉదహరించగలదు.

మనము దేవుని పిల్లలమని మనం ఎరుగగలమా? నిప్పు వేడిగాను, మంచు చల్లగాను ఉన్నట్టి భావంలో కాదు.[27] “వెలిచూపువలన గాక విశ్వాసంవలన జీవిస్తున్నామని” పౌలు అన్నాడు (2 కొరింథీయులకు 5:7) – “రుచిచూచుటవలన, వాసనచూచుటవలన, ఫీలింగ్‌వలన కాక” అని మనం చేర్చవచ్చు. ఏదికాకపోయినా, మనము దేవునికి ప్రియులమని మనం తెలిసికోవచ్చు. “… మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను” అని యోహాను అన్నాడు (1 యోహాను 5:13; నొక్కిచెప్పింది నాది). “మనము దేవుని కుమారులమని వ్రాతలో ఉండడం అద్భుతము కాదా?” అని నా ఉపాధ్యాయుడు J. D. Thomas అన్నాడు.[28]

## దేవుని వారసులు (8:17)

**భాగ్యం**

మనం నిజంగా దేవుని కుమారులమనే ఋజువు చూపిన తరువాత, పౌలు యిలా అన్నాడు, "మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము" (17ఎ వచనం). "దేవుని వారసులు"? ఈ ఆలోచన ఊహను ఆశ్చర్యపరచుతుంది. ఫిలడెల్ఫియాకు చెందిన ఒక వృద్ధ స్త్రీ Henrietta Garrett సంవత్సరాలకు పూర్వం చనిపోయింది. ఒక డజనుమంది ఉండీ లేనట్టు ఆమె సమాధి కార్యక్రమంలో పాల్గొన్నారు – కాని సంతానం లేని ఆ స్త్రీ 17 మిలియన్ల డాలర్ల ఆస్తిని విడిచిపెట్టి పోయినట్టు వీలునామాను దృవీకరించిన కోర్టు రిపోర్టు చేసింది. వెంటనే ప్రతి ఒక్కరు ఆమెకు వారసులవ్వడానికి ప్రయత్నించారు. సంవత్సరాల తరువాత కూడా వారు చట్టపరమైన ఆ చిక్కును ఊడదీయించుకునే ప్రయత్నంలోనే నిలిచిపోయారు. ఆ ఆస్తి 30 మిలియన్ల డాలర్లకు పెదిగింది. 26,000 మంది ఆమెకు వారసులైనట్టు ముందుకు వచ్చారు![29] Henrietta Garrett వారసులైయుండడం మంచిదే కాని – దేవునికి వారసుడైయుండడం ఎంతటి పులకరింపుగా ఉంటుందో!

నమ్మకమైన దేవుని పిల్లలకొరకు వేచియున్న స్వాస్థ్యమును పేతురు సూచించాడు. అతడు దాన్ని, "అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము" మనకు పరలోకమందు భద్రపరచబడినదిగా అభివర్ణించాడు (1 పేతురు 1:4). కేవలం నరులు మాత్రమేగాని దూతలు ఎన్నడూ "దేవుని వారసులని" పిలువబడలేదని R. C. Bell అభిప్రాయపడ్డాడు. "మన వారసత్వాన్ని గూర్చి మనం ఎందుకు అంత అల్పంగా ఉల్లసిస్తున్నాం" అని అతడు ఆశ్చర్యపోయాడు.[30]

మనం మన రక్షణను సంపాదించుకోలేదని, కృపవలననే రక్షింపబడ్డామని "వారసులు" అనే పదం నొక్కి చెప్తుతోంది.[31] నీవు ఎవనికొరకైనా పని చేస్తే, నీ జీతాన్ని "స్వాస్థ్యం" అని పిలువము కదా. పని చేసిగాని, వ్యాపారం చేసిగాని, సేవ చేసిగాని సంపాదించినదాన్ని స్వాస్థ్యం అని అనరు. మరొకని ప్రయాసవలన సంపాదించబడి వారసునికి యిచ్చేదాన్ని స్వాస్థ్యమంటారు. అలాగే, మన నిత్య స్వాస్థ్యం ప్రభువైన యేసుచే "సంపాదించబడి" మనకు "యివ్వబడుతుంది"! అశ్చర్యమైన కృప!

కుమారత్వపు దీవెనలను గూర్చి చెప్పవలసిన అద్భుతమైన సంగతులను పౌలు యింకా ముగించలేదు. "మనము క్రీస్తుతోడి వారసులం" అనే సంగతిని అతడు చేర్చాడు (రోమా 8:17బి). 8:29లో క్రీస్తు "అనేక సహోదరులలో జ్యేష్ఠుడని" పిలువబడ్డారు. దేవుని కుటుంబానికి సంబంధించి, ఆత్మ సంబంధమైన మన "జ్యేష్ఠ సహోదరులుగా" మనము తలంచవచ్చు.[32] జ్యేష్ఠ సహోదరునితో మనం "తోటి వారసులమని" పౌలు 17వ వచనంలో అంటున్నాడు! "తోటి వారసులు" అనేది *sunkleronomos*నుండి తర్జుమా చేయబడింది. *Kleronomos* అంటే "వారసుడు" *sun* అంటే "తో" తోటి.

తన తండ్రియొద్దకు తిరిగి వెళ్లినప్పుడు క్రీస్తు పొందిన మహిమను, ఘనతను ఒక క్షణంసేపు ఆలోచించి చూడు. మనం దాన్ని గ్రహింపలేము – అయినా ప్రయత్నించు.

“తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై” అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించేలా యేసు సామర్థ్యం పొందాడు (హెబ్రీయులకు 12:2). క్రీస్తు తేజోమయుడయ్యేను లేక “మహిమలోనికి చేర్చుకొనబడెను” అన్నట్టు పౌలు చెప్పాడు (1 తిమోతి 3:16). నీవు నేను ఆ మహిమలో పాలుపొందుతాం! రోమా 8:17 అంతంలో, “ఆయనతో మహిమపరచబడతాం” అని పౌలు అన్నాడు. వచనం 18లో, “మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమను” అతడు సూచించాడు. వచనం 30లో, భవిష్యత్తువైపు తేరి చూస్తే, దేవుడు ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని “మహిమపరచెను” అని తెలిపాడు.

యేసు తన స్వాస్థ్యాన్ని హక్కుగా పొందుతారు, మనం దానిని కృపవలన పొందుతామని మనస్సులో ఉంచుకో. ఆయన దానికి పాత్రుడు; మనం కాదు. ఎదిగిన పిల్లలు తన భాగాన్ని లేక ... ఎక్కువ స్వాస్థ్యాన్ని పొంద దెబ్బలాడుకున్నట్టు నేనెరుగుదును. అది అవమానకరమైన దృశ్యం. యేసు ఆలాటివారు కారు, కేవలం ఆయన ఒక్కరు మాత్రమే నిజముగా స్వాస్థ్య కర్త, అయితే దానిని ఆయన యిష్టపూర్వకంగా తన సోదర, సోదరీలతో పంచుకుంటాడు!

“క్రీస్తుతోడి వారసులము” అంటే ఏమో సరిగా నేను అర్థం చేసికొన్నానా? లేదు, కాని అది వాస్తవమైయుందని విశ్వాసంవలన నేను అంగీకరిస్తున్నాను – అబ్బురమైన ఈ భాగ్యానికి నేను దేవునికి కృతజ్ఞతాస్తుతి చెల్లిస్తాను!

**ముందుగా చేసిన ఏర్పాటు**

ఏదియెలాగున్నా, ముందుగా ఏర్పరచిన భాగ్యమునకై, ఒక షరత్తును తగినట్టు సంధించాలి. పౌలు వచనం 17ను యిలా ముగిస్తున్నాడు, “క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడి వారసులము” (17సి వచనం). మనం క్రీస్తుతోడి సహ వారసులం కావాలంటే మనం ఆయనతో కూడ శ్రమపడినవారమై యుండాలి. “ఇప్పుడు శ్రమపొందడం, అటుతరువాత మహిమపొందడం తిరిగి తిరిగి వచ్చెడు క్రొత్త నిబంధన చర్చనీయాంశమైయుంది”[33] అని Bruce అన్నాడు. (యోహాను 15:20; 2 తిమోతి 2:12 చూడు.) పిల్లల పాటలో ఈ మాటలున్నాయి: “నీవు సిలువను భరించలేకపోతే, నీవు మకుటము ధరించుకోలేవు.”[34] (మత్తయి 16:24, 25 చూడు.)

“నిరీక్షణవలన జీవించుట” అనే పాఠంలో శ్రమపొందుట చర్చించబడింది (రోమా 8:18 చూడు). ఇక్కడ, మహిమ నోటును ఎత్తి చూపగోరతాను: “మహిమపొందుటకు ఆయనతో కూడ శ్రమపడినయెడల, క్రీస్తుతోడి వారసులం” (నొక్కి చెప్పింది నాది). “ప్రభువుకు మనకు ఉండే బాంధవ్యపు ఎత్తులకు ఈ వచనం మనలను నడిపిస్తుంది”[35] అని J. D. Thomas వ్రాశారు.

## ముగింపు

“మీరు ... దత్తపుత్రాత్మను పొందితిరి, ఆ ఆత్మ కలిగినవారమై మనము, ‘అబ్బా!

తండ్రీ!' అని మొఱ్ఱపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని **ఆత్మ** తానే మన **ఆత్మ**తో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము ..." (రోమా 8:15బి–17ఎ). ఇది ఉల్లసించవలసిన విషయం! కొన్ని మత గుంపుల భావోద్వేగమువలన మనలో కొందరు వెళ్లగొట్టబడ్డారు. అంతమాత్రాన ప్రభువుతో మనకున్న సంబంధంలో ఉద్వేగానికి చోటులేదని దాని అర్థం కాదు. కుమారత్వపు దీవెనలను దేవుడు మనమీద మెండుగా కుమ్మరించాడు. దానికి మనం ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుచు, ఆయనను స్తుతించి కొనియాడుదాం!

నేను ముగిస్తుండగా, నేనొక ప్రశ్న అడుగుతాను, "నీవు దేవుని కుమారుడవా?" ఆత్మయొక్క సాక్ష్యాన్ని గుర్తుంచుకో: "యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీయులకు 3:26, 27). యేసునందు ఆయన బలియాగము నందు నీవు నమ్మికయుంచావా? నీవు నీ విశ్వాసాన్ని వ్యక్తపరచావా? నీ విశ్వాసాన్ని వ్యక్తపరచడానికి బాప్తిస్మపు నీళ్లలో నీవు సమాధి చేయబడ్డావా? నీవు ఒకవేళ అలా చేయకపోతే, ప్రభువుకు లోబడడానికి నేడే పరిపూర్ణమైన సమయం.

నీవు బాప్తిస్మం పొందినట్టయితే, నీవు దేవుని బిడ్డగా ప్రవర్తిస్తున్నావా? హైస్కూలులో మా నాయన వ్యవసాయ వృత్తి ఉపాధ్యాయుడు మరియు FFA[36] సలహాదారుడు. ప్రతి ఆకురాలు కాలంలోను, ఓక్లహోమా నగరంలోని రాష్ట్రీయ వస్తు ప్రదర్శన శాలకు తన విద్యార్థులను తోడుకొనిపోతూ ఉండేవాడు. తమ జంతువులు ఆయా పోటిల్లో పాల్గొనేవి. మొదటి వారంలో మమ్మును తోడుకొనిపోయి అక్కడ విడిచేవాడు, జంతువులను చూచుకొంటూ అక్కడే ఉండేవారము, తరువాత జంతువుల పోటి సమయాల్లో అక్కడ ఉండేవాడు. ఆ ప్రదర్శనపు గ్రౌండ్స్‌లో నన్ను తొలిసారి వదులుతూ, నా FFA జాకెట్‌మీద నా పేరును చూపించి, "నా పేరుకూడా యిదేయని గుర్తుపెట్టుకో."[37] ఆయన మాటలకు అర్థం నాకు తెలిసింది. ఆయన వెళ్లిపోగా, నేను ఆలాగు వర్తింపవలసి వచ్చింది. నేనేదైనా తప్పు చేస్తే, అది నామీదను, ఆయన మీదను చెడ్డగా ప్రత్యక్షమౌతుంది. మీరు, నేను దేవుని కుమారులు, కుమార్తెలమైయున్నాం. ప్రవర్తించవలసినట్టు మనం నడుచుకొనకపోతే, అది మన తండ్రిని అవమానపరచుతోంది. ఆయన బిడ్డవలె నడవడానికి, మాట్లాడడానికి తప్పిపోయి దేవుని అవమానపరచామా? – మరోసారి కుమారుల దీవెనలను ఎంజాయ్ చేయునట్లుగా గతంలోని సమస్యలను నేడే పరిష్కరించుకోమని నేను నిన్ను ప్రోత్సహించు తున్నాను (అపోస్తలుల కార్యములు 8:22; 1 యోహాను 1:9; యాకోబు 5:16).

---

సూచనలు

[1]"పిల్లలు" అనే గ్రీకు పదానికి బహువచన రూపము *teknon*. [2]John R. W. Stott, *The Letters of John: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 122. [3]J. W. Roberts, *The Letters of John*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1968), 76. [4]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 504. [5]John R. W. Stott, *The Message*

*of Romans: God's Good News for the World*, The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 230. [6]"Led" అనే పదం *ago* అనే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. [7]Douglas J. Moo, *Romans*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 260. [8]J. H. Gilmore, "He Leadeth Me," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [9]J. D. Thomas, Class Notes, *Romans*, Abilene Christian College (1955). [10]"సహాయము కావలెనా? (8:26–28)" మరియు "దేవుని ముందు జాగ్రత్త (8:28)" తరువాత ఈ పుస్తకంలో కన్పించే పాఠాలలో చూడు.

[11]"కుమారులు" అనే పదాన్ని పౌలు యిక్కడ వాడడంలో పలు కారణాలు ఉండవచ్చు. ఆ దినాల్లో కుమార్తెలకంటె కుమారులు వారసులుగా ఎంచబడతారని కాబోలు. కుమారుడైన యేసు క్రీస్తుతో గుర్తించడానికి పౌలు ఆ పదం ఉపయోగించి యుండవచ్చు. (రోమా 8:17 చూడు.) [12]Adapted from David F. Burgess, comp., *Encyclopedia of Sermon Illustrations* (St. Louis: Concordia Publishing House, 1988), 131. [13]"మరల" అనే పదం దేవుని ధర్మశాస్త్రాన్ని పరిపూర్ణంగా అనుసరించని కారణాన్ని సూచిస్తుంది. ఆత్మ వారిని ధర్మశాస్త్రమునకు/ క్రియల నియమం క్రిందికి తీసికొనిపోలేదు – వారు యిప్పుడు కృప/విశ్వాస నియమంలో నడుస్తారు. [14]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 314. [15]అధ్యాయం 6లో మనము "నీతికి దాసులమైయున్నామని" పౌలన్నాడు (18 వచనం), అయితే మనకు బానిసల "స్వభావం" లేదు. మన వైఖరి కుమారులది. [16]Adapted from Jim Townsend, *Romans: Let Justice Roll* (Elgin, Ill.: David C. Cook Publishing Co., 1988), 67. [17]"తండ్రి" అనే పదమునకు బదులుగా వేరే పదము యువకుల వాడుకలో ఉన్నయెడల "పప్పా" మరియు "డాడీ" అనే పదాలను ఉపయోగించు. [18]Chris R. Bullard, "No Condemnation, No Separation," sermon preached at Overland Park church of Christ, Overland, Kansas, 16 September 1990, cassette. [19]కారణాంతరాలవలన NIV ఈ గ్రీకు పదాన్ని "కుమారత్వం" అని తర్జుమాజేసి, అదే పదాన్ని వచనం 23లో "adoption as sons" అని తర్జుమా చేస్తుంది. [20]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 13-14.

[21]F. F. Bruce, *The Letter of Paul to the Romans*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 157. [22]ఇప్పుడు మనం కుమారత్వపు ఆధిక్యతలు అనుభవిస్తున్నా, క్రీస్తు రాకడవరకు "దత్త స్వీకార విధానం" కొనసాగుతుంది. [23]ఈ పుస్తకం MyPublishers.com, 2004లో ప్రచురించబడింది. [24]ఎఫెసీయులకు 1:4; కొలొస్సయులకు 3:12; 2 థెస్సలొనీకయులకు 2:13; 2 తిమోతి 2:10; తీతు 1:1; 1 పేతురు 1:1 చూడు. [25]KJVలో "Himself" కు బదులుగా "itself" అని ఉంది. (*Pneuma*) అనేది నపుంసక లింగ పదమైనందున "itself" అనేది తర్జుమా తప్పు కాకపోయినా, పరిశుద్ధాత్మ వ్యక్తి అనే భావన కాకుండ వస్తువు అనే భావన వస్తుంది, "Himself" అన్న NKJV తర్జుమా మేలైనది. [26]Jim McGuiggan, *The Book of Romans*, Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1982), 244-45. [27]శ్రీన్ని "empirical proof" అంటారు ఎందుకంటె అది పంచేంద్రియములచే అనుభవింపదగును. [28]Thomas. [29]Adapted from Halford E. Luccock, *Preaching Values in the Epistles of Paul*, vol. 1, *Romans and First Corinthians* (New York: Harper & Brothers, 1959), 55. [30]R. C. Bell, *Studies in Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1957), 89.

[31]McGuiggan, 246. [32]నేను ఎదుగుచున్న రోజుల్లో తరచుగా "Elder Brother" అనే ప్రయోగం వినిపించింది. అలాటి ప్రయోగం గ్రంథంలో ఎక్కడా కన్పించదు. దానికి అధారం రోమా 8:29 కావచ్చు. [33]Bruce, 150. [34]Author unknown (http: / / www.wlcamp.org/songs.htm#Do%20Lord; Internet; accessed 20 February 2004). [35]J. D. Thomas, *Romans*, The Living Word series (Austin, Tex.: Sweet Publishing Co., 1965), 61. [36]Future Farmers of America అనే ఆర్గనైజేషన్ యువకులకు వ్యవసాయము, జంతుపెంపకం గూర్చి బోధించాలి. [37]నాకు, మా నాయనకు "David" అని ఉంటుంది.